# మధురమైన బాధ

మోహనరావు దురికి

ఆర్టీసి బస్సు అమీర్‌పేట్ చౌరస్తాలో ట్రాఫిక్ మధ్య ఇరుక్కుపోయింది. బస్సు జనంతో ప్యాక్ అయివుంది. ఆడా మగా అనే తేడా లేకుండా ఒకరిమీద ఒకరు వాలిపోయి నిలుచున్నారు. ఆ తొక్కిసలాటలో కావేరి ఇబ్బందిగా నిలుచుంది. ఇలాంటి అవకాశం కోసం గుంట నక్కలా ఎదురుచూస్తున్న ఒక యువకుడు కావేరి వెనకే నిలుచుని కావాలని తగులుతున్నాడు. ఆమె ఇబ్బందిగా ఫీలై ముందుకు జరిగింది. అతను ముందుకు జరిగి మళ్లీ తగులుతూ నిలుచున్నాడు. ఆమె ఇంకొంచెం ముందుకు జరిగింది. మళ్లీ ముందుకొచ్చి పైన వాలాడు.

"కొంచెం వెనక్కి జరగండి" కావేరి చిరాకుతో మందలించింది. యువకుడు అది అవమానంగా భావించి "వెనక ప్లేస్ ఎక్కడుందండీ?... అంతగా ఇబ్బంది పడేవాళ్లు ఆటోలో వెళ్లాలి" కసిరాడు. మగ అహంకారానికి భయపడి ఆమె జవాబు చెప్పకుండా ఎవడి పాపం వాడిదే అనుకుంటూ నిలుచుంది. అతను అలాగే పైన వాలి అదోరకం ఆనందం పొందుతున్నాడు. వెనక నిలుచున్న ఆమె భర్త నిరంజన్ ఇది చూసి కోపంతో పళ్లు కొరికాడు. అది ఆమె గమనించింది.

కావేరి భయపడినంతా జరిగింది. ఇంటికి రాగానే నిరంజన్ చిందులేసాడు.

ఆమె బాధతో విలవిలలాడుతూ "చెప్పినా వినకుండా వాడు పైన వాలుతూంటే నన్నేమి చేయమంటారు?" పౌరుషంతో నిలదీసింది.

"ఏం! చెప్పుతో కొట్టలేకపోయావా?" అరిచాడు అతడు.

"అదేదో మీరు చేయవచ్చుకదా! ఈ కేకలేవో వాడిమీద వేయడానికి చేతకాలేదా?" కావాలని చురక పెడుతున్నట్లు నిలదీసింది. చెప్పుతో కొట్టినట్లు నిరంజన్ అహం దెబ్బతింది. అసలే బక్కపలుచని మనిషి. గొడవలంటే చచ్చేంత భయం. పైగా హైదరాబాద్‌కి విజయవాడ నుంచి ట్రాన్స్‌ఫర్‌అయి వచ్చిన వాడు. ఎస్.ఆర్.నగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని ఈ మధ్యే కావేరితో కాపురం పెట్టాడు. ఆమెను ప్రేమించి, ఇంట్లో వాళ్లను ఎదిరించి, కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నాడు. ఎంతో ప్రేమగా చూసుకుంటాడు. అయితే అనుమానం ఎక్కువ. ఆమె పాలవాడితో, పోస్ట్‌మేన్‌తో మాట్లాడినా సహించలేడు. తనతో తప్ప మరే మగాడితో మాట్లాడవద్దంటాడు.

వాళ్లు ఆ వీధి చివర్లో ఉంటారు కోస్తాంధ్ర నుంచి వచ్చి, హైదరాబాద్‌లో స్థిరపడిన మంజులతో కావేరికి పరిచయం అయింది. అతి తక్కు

వ రోజుల్లో ఇద్దరి మధ్యా బాగా చనువు పెరిగి. అంతరంగిక విషయాలు చెప్పుకునేంత స్నేహితులు అయ్యారు.

కావేరి ఒక రోజు మనసు విప్పి తన బాధను చెపుతూ "నా భర్త నన్ను బాగానే ప్రేమిస్తాడు. కాని అనుమానం పురుగు. శోభనం మొదటి రాత్రి ఆయనతో హాయిగా గడిపాను. రెండో రాత్రి నుంచి అతని అనుమానపు క్యారెక్టర్ బయటపడింది. ఆరోజు నుంచి... ఈరోజు వరకు..." ఏడ్చేసింది.

మంజుల చలించి, "మావారు చాలా బ్రాడ్ మైండెడ్. నేను ఎవ్వరితో, ఎన్ని గంటలు మాట్లాడినా పట్టించుకోరు. పెళ్లికి ముందు నేను ఒక అబ్బాయిని ప్రేమించిన విషయం తెలిసింది. ఈరోజుల్లో ఇలాంటివి చాలా మామూలు అని కొట్టిపడేసారు" గర్వంగా చెప్పింది.

"నువ్వు చాలా అదృష్టవంతురాలివి..."

"అంతేకాదు... నా గత జీవితం గురించి అస్సలు అడగరు. మా పదేళ్ల కాపురంలో ఇలాంటి టాపిక్ రాలేదు. మావారి స్నేహితులతో బైక్ మీద నేను షాపింగ్‌కి వెళుతుంటాను. అస్సలు ఫీల్‌కారు. అంత మంచివారు" ఇంకా గర్వంగా చెప్పింది. ఆమె అదృష్టానికి కావేరి మురిసిపోయింది. తన దురదృష్టానికి బాధపడింది.

మంజుల చెప్పింది అబద్ధం కాదు. ఆమె



ఇంటికి ఎవరెవరో వచ్చి వెళ్లడం, ఎంతో చను వుగా వుండడం కావేరి గమనించింది.

ఎప్పటిలాగే ఓరోజు కావేరి కబుర్లు చెప్పడానికి మంజుల ఇంటికి వచ్చింది. ఇంట్లో ఎవరూ కనిపించలేదు. తెరిచివున్న తలుపులు మెల్లిగా తోసుకుని చనువుగా పడక గదిలోకి వెళ్లి, అక్కడి దృశ్యం చూసి షాకైంది. తన కళ్లను తానే నమ్మలేకపోయింది.


మంజుల ఒక వ్యక్తి ఒడిలో అర్ధనగ్నంగా పడుకుని వుంది. కావేరి రాకను చూసి ఇద్దరూ తప్పుచేసినవాళ్లలాగా ఉలిక్కిపడి నిలుచున్నారు. వెంటనే ఆ వ్యక్తి వెళ్లిపోయాడు. తప్పుచేసిన దానిలా మంజుల తలొంచుకుని మంచంమీద కూర్చుని జాకెట్ హుక్స్ పెట్టుకుంటూ చెదిరిన జుట్టు సవరించుకొంటోంది.

షాక్‌లోంచి కోలుకున్న కావేరికి కోపం ముంచుకొచ్చింది. ఆమెవైపు అసహ్యంగా చూస్తూ "భార్యాభర్తల మధ్య 'నమ్మకం' అనేది ప్రధానం. ఆయన నిన్ను నమ్మి స్వేచ్ఛనిచ్చారు. కానీ నువ్వా స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకున్నావ్? అందుకే... మగాడు ఆడదానికి స్వేచ్ఛనివ్వడేమో! ఛీ... ఛీ... ఈ విషయం మీవారికి తెలిస్తే ఎంత బాధపడతారో ఆలోచించావా?" నిలదీసింది.


మంజుల కళ్లలో నీళ్లునిండాయి. చితికిన మనసుతో నిట్టూర్చి "నిజంగా మావారు బాధపడితే నేను సంతోషించేదానిని..." అంది.

కావేరికి అర్థంకాక... "అంటే?" అడిగింది.

మంజుల విచారవదనంతో "ఈ ముసలో



మార్చి 27, 2009 న మచిలీపట్నంలో జరిగిన విరోధి ఉగాది వేడుకల సందర్భంగా కృష్ణాజిల్లా కలెక్టర్ ఎన్. శ్రీధర్ గారి చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న కవయిత్రి కోపూరి పుష్పాదేవి. చిత్రంలో పౌరసంబంధాల అధికారి కె. జయరావు, డీఆర్వో వి.వి. సుబ్బారావుగార్లు ఉన్నారు.




డిని తృప్తిపరిస్తే తనకు ప్రమోషన్ వస్తుందని పురమాయించి వెళ్లింది మావారే" దీనంగా అంది. అలా ఇప్పటికి ఎన్నోసార్లు చెప్పింది.

కావేరి ఉలిక్కిపడి నమ్మలేనట్లు, విస్మయంతో బిత్తరచూపులు చూసింది. ఆమె గుండె నరాలు బిగుసుకున్నాయి.

మంజుల కన్నీళ్లు తుడుచుకుంటూ "రోడ్డున పోయే ఆడదాని మీద ఎవడైనా చేయివేస్తే మనం బాధపడం. ఎందుకంటే ఆ ఆడది పరాయిది. అదే మన తల్లిమీదో, అక్కమీదో, చెల్లిమీదో చేయివేస్తే మనకు కోపం వస్తుంది. ఎందుకంటే 'ప్రేమ' అనే బంధం బాధ పెడుతుంది కాబట్టి. ఇదీ అంతే! మా వారికి నేను తాళికట్టిన పరాయిదానిని. నేను ఎవడితో చెడిపోయినా ఆయన ఫీల్ కాడు. అతనికి కావల్సింది ప్రమోషన్. డబ్బు... వాటి మీద ఆయనకు ప్రేమ ఎక్కువ" అంది.

కావేరి విస్మయంతో నోరు తెరిచి అలాగే ఉండిపోయింది. ఇలాంటి [illegible] కూడా ఉంటారా? అనుకుంది.

మంజుల సూటిగా కావేరి కళ్లలోకి చూస్తూ "నీ భర్త నిన్ను నిజంగా ప్రేమిస్తున్నాడు. ఇది నా భార్య, ఇది నా ప్రాణం, ఇది నా ఒక్కడికే సొంతం కావాలని ఆరాటపడుతున్నాడు. అందుకే నీ మీద ఈగ వాలినా భరించలేడు. పరాయి నీడ పడినా మండిపడతాడు. ఇప్పుడు చెప్పు...? ఎవరు అదృష్టవంతులు?" సూటిగా అడిగింది.

కావేరికి మతిపోయినంత పనయ్యింది. చాలా కాలంగా గుండెలో దాగిన బాధంతా ఒక్కసారిగా పటాపంచలయినట్లు హాయిగా ఉంది.

* * *

అర్ధరాత్రి దాటినా నిరంజన్ గుండెమీద వాల్చిన తలను తీయలేదు కావేరి. ఆ అనుమానం మొగుడి మూసిఉన్న కళ్లలోతులు చూస్తోంది ఆమె. ఆరోజు ఆమెకు శోభనం రెండో రాత్రిగా అనిపించింది. ●